క్లుప్తంగా

ఎస్‌ఎంసీ చైర్మన్‌కు సన్మానం



కామారెడ్డిరూరల్:మండలం శాబ్దిపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ తొండల రాజయ్యను శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలోని యూత్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో పరశురాంగౌడ్, నర్సాగౌడ్, బాలకిషన్‌గౌడ్, చింతల నర్సింలు, పరశురాం, హెచ్‌ఎం లక్ష్మారెడ్డి, బాలాగౌడ్ తదితరులు సన్మానించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నవీద్



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మహ్మద్ నవీద్ పర్వేజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నవీద్‌ను న్యాయవాదులు పండరి, గోపాల్‌రావు, సతీష్, శ్రీకాంత్ అభినందించారు.

సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించండి



రాజంపేట : మంత్రి సీతక్కను జిల్లా రాజంపేట నడిమి తండా సర్పంచ్ వినోద్‌కుమార్, రాష్ట్ర సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సౌదని భుమన్నతో కలిసి సర్పంచ్‌ల సమస్యలు విన్నవించి పరిష్కరించాలని కోరారు. జీపీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని జూలై నెలలో నుంచి ఇప్పటివరకు బిల్లులు రాలేదని ట్రాక్టర్ ఈఎమ్ఐలు అధిక భారమవుతున్నాయన్నారు. సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు ఉమ్మడి చెక్‌పవర్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీ, మాజీ ఎంపీటీసీ మాలో, తండా సర్పంచ్ సునీత, ప్రకాష్ పాల్గొన్నారు.

తలకిందులుగా జెండా..



దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసే క్రమంలో జెండా తలకిందులుగా పైకి వెళ్లింది. తహశీల్దార్ సంజయ్‌రావ్ జాతీయజెండాను ఎగురవేస్తుండగా జెండా తలకిందులుగా ఎగరడాన్ని గమనించిన స్థానిక నాయకులు వెంటనే విషయాన్ని గ్రహించి ఆయనకు చెప్పారు. జాతీయ జెండాను తిరిగి కిందికి దించి సరిచేసి మళ్లీ ఎగురవేశారు. కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో పొరపాటు జరిగిందని ఈ సందర్భంగా తహశీల్దార్ తెలిపారు.

కేంద్ర విధానాలతో రైతులకు ఇబ్బందులు



కామారెడ్డి టౌన్ : కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. వచ్చేనెల 16న ఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, సాయిలు, రాములు, సాయవ్వ పాల్గొన్నారు.

నృత్య కళాకారుడికి కళారత్న ప్రదానం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి సనాతన సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు మలోత్ నవీన్‌కుమార్‌కు హైదరాబాద్‌కు చెందిన సంస్కృతి కళాధార సంస్థ కళారత్న బిరుదును ప్రదానం చేశారు.శుక్రవారం హైదరాబాద్‌లో కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, నటులు జెమినీ సురేష్ కళారత్నను అందజేశారు.

డైరీ ఆవిష్కరణ..



కామారెడ్డి క్రైం : కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం 2024 డైరీని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు ముందుండాలన్నారు. అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్రమోహన్, సంఘం అధ్యక్షులు రాజారాం కార్యదర్శి దయానంద్, కోశాధికారి సతీష్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.



తిమ్మక్‌పల్లిలో మాట్లాడుతున్న ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్

భిక్కనూరు మార్కెట్‌కమిటీ కార్యాలయంలో..

పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వద్ద..

బీబీపేట పోలీస్‌స్టేషన్‌లో..

ఎగిరిన మువ్వన్నెల జెండా..

గణతంత్ర దినోత్సవాన్ని నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు అలరించారు. – సాక్షి నెట్‌వర్క్



బీబీపేట కస్తూర్బా పాఠశాలలో జెండాను ఎగురవేస్తున్న ప్రిన్సిపల్ మంగ



తెయూ సౌత్‌క్యాంపస్‌లో..



భిక్కనూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట..



సొసైటీ వద్ద డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి..



బిచ్కుందలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే..



మాచారెడ్డి పోలీస్ ఠాణాలో..



జిల్లా కేంద్రంలో బీజేపీ క్యాంప్ ఆఫీస్ వద్ద..



జిల్లా కోర్టు ఆవరణలో..



కామారెడ్డి బల్దియాలో కమిషనర్ దేవేందర్..



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..



జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద..



క్యాంప్ ఆఫీస్ వద్ద జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు..



బాన్సువాడ కోర్టులో..



జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్ స్కూల్‌లో..

భిక్కనూరులో..

శివాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..

బీబీపేటలోని సంస్కార్ పాఠశాలలో..

మాచారెడ్డిలోని ఘన్‌పూర్‌లో..

తాడ్వాయి రవీంద్రభారతి స్కూల్‌లో..



బాన్సువాడ మండల కార్యాలయం వద్ద..



దోమకొండలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద..



నాగిరెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో..



టీఎన్జీవో భవనం వద్ద..



కామారెడ్డి ఎంపీడీవో ఆఫీస్‌లో..



కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద..



పెద్దకొడప్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..



రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో..



తాడ్వాయి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



పిట్లం మండల పరిషత్ కార్యాలయంలో..



రాజంపేట్‌లో..

బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో..

లింగంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

గాంధారిలో..

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సన్మానం



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలో శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం తిరిగి ప్రారంభించడంలో అధికారులను బీజేపీ నాయకులు సన్మానించారు. గతంలో ఇక్కడ ఉన్న కార్యాలయాన్ని బిచ్కుందకు తరలించారు. బీజేపీ నాయకులు కృష్ణపటేల్, తుకారం, సంతోష్, తుకారం పాల్గొన్నా

సమాచారం..



మేరు సంఘం కార్యవర్గం ఎన్నిక

బాన్సువాడ : బాన్సువాడ మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వీటూరి హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శిగా వెంకటి, కోశాధికారిగా లింగం, సహాయ కార్యదర్శులుగా వీరేందర్, సురేశ్, సాయినాథ్, మధుసూదన్, అంబిక సురేశ్, సాయిలు, న్యాయ సలహాదారులుగా కొత్తకొండ భాస్కర్, సలహాదారులుగా హన్మాండ్లు, దేవదాస్, వెంకన్న, వెంకటేశం, అంజనేయులు, గంగాధర్, శివ, శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు.

నేడు రేబిస్ నివారణ టీకాల శిబిరం

బాన్సువాడ రూరల్ : మండల కేంద్రంలోని పశువుల ఆస్పత్రిలో శనివారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు రేబిస్ నివారణ టీకాల శిబిరం నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఏడీ డాక్టర్ రోహిత్‌రెడ్డి తెలిపారు. తమ పెంపుడు కుక్కలను శనివారం ఉదయం 10గంటల నుంచి 12 మధ్య ఆస్పత్రికి తీసుకొచ్చి టీకాలు వేయించాలన్నారు.

పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్ శుక్రవారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



ప్రతిభకు ప్రశంసాపత్రం



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు ఎంపీడీవో రాణికి గణతంత్ర దినోత్సవం సందర్భగా శుక్రవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రశంస పత్రంతో పాటు అవార్డును అందజేశారు.

సంక్షిప్తం

ఐటీఐ కళాశాలను తరలిస్తే ఉద్యమిస్తాం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి ఐటీఐ కళాశాలను ఎల్లారెడ్డి నుంచి తరలిస్తే ఉద్యమిస్తామని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డికి మంజూరైన ఐటీఐ కళాశాలను ఇక్కడి నుంచి తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

యూటర్న్ కోసం ఎమ్మెల్యేకు వినతి

నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలం కౌలాస్ గేటు వద్ద యూటర్న్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు యువకులు వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి- నాందేడ్‌వాడ జాతీయ రహదారిపై తమ గ్రామానికి యూటర్న్ లేక తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీంతో సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రోడ్డు భద్రత ర్యాలీ

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : రోడ్డు భద్రతను మెరుగుపర్చడంలో ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రమాదాల నియంత్రణ అధికారి ప్రతాప్‌సింగ్ సూచించారు. శుక్రవారం ధర్మారం టోల్‌ప్లాజా నుంచి పెద్దకొడప్‌గల్ జాతీయ రహదారిపై రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించారు.రహదారులపై ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

కార్మికులను ఆదుకుంటాం

బిచ్కుంద(జుక్కల్) : ప్రభుత్వం అసంఘటిత కార్మికులను ఆదుకుంటుందని ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం బిచ్కుందలో ఆటో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అకాల మరణం చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బీమా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ విఠల్‌రెడ్డి, కమల్ కిషోర్, వెంకట్‌రెడ్డి, నాగ్‌నాథ్, షేక్ పాషా, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శబరి మాత ప్రతిమ, దివ్యసమాధి, పాదుకలను రకరకాల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

రేపటి నుంచి శివమాల దీక్షలు ప్రారంభం

కామారెడ్డి అర్బన్/కామారెడ్డి రూరల్ : ఈనెల 28వ తేది ఆదివారం నుంచి శివమాల దీక్షలు ప్రారంభమవుతాయని కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయం శివభక్తి కమిటీ అధ్యక్షుడు నిట్టు నా రాయణరావు తెలిపారు. ఆసక్తి గల వారు 94400 93682, 99487 78890లో సంప్రదించాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు శుక్రవారం సీపీఎస్ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ విధానంలో పెన్షన్‌ను అందించే లా తగిన చర్యలను తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు మహేష్, నాగరాజు, షాకీర్, అంజనేయులు, అనిల్ ఉన్నారు.